సాక్షి ప్రకాశం

శుక్రవారం । 23 । ఫిబ్రవరి । 2024



పేదరిక నిర్మూలనే సీఎం లక్ష్యం

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి సంక్షేమ పథకాలు అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదరికం లేని గ్రామాలను సృష్టిస్తున్నారని మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. - IIలో..



జగనన్న సైన్యమే జనానికి రక్ష

సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు చేరవేయడంలో వలంటీర్లది కీలకపాత్ర అని ఆ పార్టీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. - IIలో..

గరిష్టం/కనిష్టం
35/25

వాతావరణం

ఆకాశం పూర్తిగా మేఘావృతమై ఉంటుంది. అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



పరీక్షల నిర్వహణపై సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: ఇంటర్మీడియెట్, పదో తరగతి, టెట్, డీఎస్సీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం తాడేపల్లి విద్యాశాఖ కార్యాలయం నుంచి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పాఠశాల ఎడ్యుకేషన్ కమిషనర్ సురేష్‌కుమార్, ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషన్ కమిషనర్ సౌరబ్‌గౌర్, విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్‌లతో కలిసి వీడియో సమావేశం నిర్వహించారు. క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం పరీక్షల నిర్వహణపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా తగిన మౌలిక వసతులు కల్పించాలన్నారు. మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్ పరీక్షలకు, మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించే పదో తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ముందస్తు ఏర్పాటు చేపట్టాలన్నారు. డీఎస్సీ, టెట్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షలను సజావుగా నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేరుకునేలా ఆర్టీసీ బస్సులు నడపడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఉండే జెరాక్స్ సెంటర్లను మూసివేయాలని చెప్పారు. అన్నీ పరీక్షా కేంద్రాలల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్‌తో పాటు వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రశ్నాపత్రాలు పరీక్షా కేంద్రాలకు తరలించేటప్పుడు, జవాబు పత్రాలు తరలించేందుకు రవాణా శాఖ అధికారులు అవసరమైన వాహనాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పటిష్టమైన భద్రత కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీఈఓ సుభద్ర, ఆర్ఐఓ సైమన్‌విక్టర్, ఆర్టీసీ ఆర్ఎం సుధాకర్, వైద్య ఆరోగ్య, విద్యుత్, తపాలా, ఖజానా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇటు ఇళ్లు.. అటు నీళ్లు

సాకారం కానున్న నగరవాసుల కల

సరికొత్త అధ్యాయానికి ఒంగోలు నగరం వేదిక కానుంది. నగరంలో వేలాది మంది నిరుపేదల సొంతింటి కల సాకారం ఒకవైపు.. సుదీర్ఘ తాగునీటి సమస్య పరిష్కారానికి సంబంధించిన పథకానికి శంకుస్థాపన మరో వైపు..ఈ రెండు కార్యక్రమాలు శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి **చేతుల** మీదుగా జరగనున్నాయి. ఈ బృ**హత్తర** ఘట్టానికి నగరం సిద్ధమైంది. మా**జీ** మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీని**వాసరెడ్డి** పర్యవేక్షణలో భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. నగరవాసుల **సుదీర్ఘ** కలలు ఒకేసారి నెరవేరబోయే అద్భుత క్షణాలు మరికొద్ది ఘడియల్లోనే..



ఇళ్ల పట్టాల పంపిణీ బహిరంగ సభకు ముస్తాబైన వేదిక



- నేడు సీఎం చేతుల మీదుగా పేదల**కు** పట్టాల పంపిణీ
- రాష్ట్రంలో తొలిసారిగా లబ్ధిదారుల**కు** రిజిస్ట్రేషన్ పత్రాలు
- రూ.339 కోట్లతో మంచినీటి పథకానికి శంకుస్థాపన
- సీఎం వైఎస్ జగన్ సభకు భారీ ఏర్పాట్లు
- పర్యవేక్షించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తలశిల

సాక్షిప్రతినిధి, ఒంగోలు: ఎన్నో కుట్రలు..కుతంత్రాలు..న్యాయపరమైన అడ్డంకులు..వెరసి నగరంలో సొంతగూడు లేక వేలాది నిరుపేదలు అవస్థలు అన్నీ..ఇన్నీ కాదు. ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొడుతూ 25 వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలు **ఇవ్వాల**ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీని**వాసరెడ్డి** నిర్ణయించారు. ఎన్ని అవాంతరాలు సృ**ష్టించినా** ఎదుర్కొని పేదల సొంతింటి కలను **సాకారం** చేయనున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని **విధంగా** ఒంగోలులో సుమారు 25 వేల ఇళ్ల పట్టాల **పంపిణీ**కి రంగం సిద్ధం చేశారు. 'నవరత్నాలు–పేద**లందికీ**' ఇళ్ల పథకంలో భాగంగా మొదటి విడతగా **20,840** మంది నిరుపేద లబ్ధిదారులకు ఇళ్ల **పట్టాల** పంపిణీ చేసేందుకు సీఎం వైఎస్ జగన్‌మో**హన్** రెడ్డి శుక్రవారం ఒంగోలుకు రానున్నారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా పట్టాలతో పాటు రిజిస్ట్రేషన్ చేసిమరీ లబ్ధిదారులకు అందించనున్నారు. సీఎం రాకను పురస్కరించుకొని అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. నగర శివారులోని ఎన్ అగ్రహారం, మల్లేశ్వరపురం వద్ద పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాల వద్దే సీఎం సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి లబ్ధిదారులంతా కుటుంబ సమేతంగా రానుండటంతో వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇదిలా ఉండగా దశాబ్దాల కాలంగా నగరవాసులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య పరిష్కారం లభించే దిశగా అడుగులు ముందుకు పడుతున్నాయి. మంచినీటి పథకం ఏర్పాటుకు రూ.339 కోట్లు మంజూరు చేస్తూ ముఖ్యమంత్రి జీఓ కూడా విడుదల చేశారు. గత ప్రభుత్వం మాదిరిగా కార్పొరేషన్‌పై భారం వేయకుండా మొత్తం ఖర్చు రాష్ట్ర ప్రభుత్వమే భరించే విధంగా జీఓ జారీ చేయడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. శుక్రవారం ఈ పథకానికి సైతం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఇది పూర్తయితే నగరంలో రోజూ తాగునీరు సరఫరా కానుంది. తమ కలలు ఒకేసారి నెరవేరబోతుండడంతో నగరవాసుల ఆనందాలకు అవధుల్లేకుండా పోయింది.



ఏర్పాట్లు పర్యవేక్షించిన బాలినేని, తలశిల..

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన ఏర్పాట్లను మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి, ఎమ్మెల్సీ, సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తలశిల రఘురామ్ దగ్గరుండి మరీ పర్యవేక్షించారు. సభకు వచ్చే ప్రజలు, లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్, ఎస్పీ, ఉన్నతాధికారులను కోరారు. ప్రజల కల సాకారం చేస్తూ 25 వేల ఇళ్ల పట్టాల పంపిణీ, రూ.339 కోట్లతో మంచినీటి పథకం శంకుస్థాపనకు విచ్చేస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికి, ఆయన చేసిన మేలుకు కృతజ్ఞతలు తెలిపేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు.



లబ్ధిదారులు కోసం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కుర్చీలు



సభా ప్రాంగణం చుట్టూ హోర్డింగులు



సిద్ధమైన హెలిప్యాడ్

ఆఘమేఘాలపై రిజిస్ట్రేషన్ ప్రక్రియ

నిరుపేదలకు పట్టాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆఘమేఘాలపై చేపట్టారు. నగరంలోని దాదాపు 25 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు గతంలోని వార్డు సచివాలయాల వారీగా దరఖాస్తులు తీసుకున్నారు. రాష్ట్రంలో తొలిసారిగా రిజిస్ట్రేషన్ చేసి మరీ డాక్యుమెంట్లను లబ్ధిదారులకు ఇచ్చేలా ఏర్పాట్లు చేశారు. అందుకోసం రెవెన్యూ, నగరపాలక సంస్థ అధికారులు పది రోజుల పాటు రేయింబవళ్లు పనిచేశారు. నగరంలోని 50 డివిజన్లలోని 70 వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగించారు. సర్వర్లు మొరాయించినా రాత్రి వేళల్లో కూడా కార్యక్రమాన్ని చేపట్టారు.

పటిష్ట బందోబస్తు..

ఒంగోలు వస్తున్న సీఎం పర్యటన సందర్భంగా ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డి నేతృత్వంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. సభ పక్కనే హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. అక్కడే స్టాల్స్ ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఎస్పీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం వాహన శ్రేణి (కాన్వాయ్)తో ట్రయల్ రన్ నిర్వహించారు. ముగ్గురు ఏఎస్పీలు, 16 మంది డీఎస్పీలు, 50 మంది సీఐలు, ఆర్ఐలు, 113 మంది ఎస్సైలు, 292 మంది ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, 745 మంది కానిస్టేబుళ్లు, 119 మంది మహిళా కానిస్టేబుళ్లు, హోంగార్డులు, 275 మంది హోంగార్డులు, ఆర్ఎస్సై, ఏఆర్ ఎస్సై, రెండు స్పెషల్ పార్టీ బృందాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తం 1700 మందితో భద్రతా చర్యలు చేపట్టారు.



సీఎం కాన్వాయ్ ట్రయల్ రన్

భరోసా పత్రం ఇచ్చిన అందరికీ పట్టా


- రిజిస్ట్రేషన్ చేసి పట్టాలు ఇవ్వడం ఇదే ప్రథమం
- ఇళ్లు కూడా నిర్మించి ఇస్తాం
- అన్ని వసతులతో టౌన్‌షిప్
- రూ.339 కోట్ల తాగునీటి పథక వ్యయం మొత్తం ప్రభుత్వానిదే
- గతంలో నగరపాలక సంస్థపై రూ.70 కోట్ల భారం
- మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న బాలినేని, తలశిల రఘురాం, అధికారులు, ప్రజాప్రతినిధులు

ఒంగోలు: గతంలో భరోసా పత్రం ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థల పట్టా ఇస్తామని, పట్టా పొందిన ప్రతి ఒక్కరూ ఇల్లు కట్టించే కార్యక్రమం కూడా చేపడతామని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. ×నవరత్నాలు–పేదలకు ఇళ్లు¥ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మల్లేశ్వరపురం అగ్రహారంలో ఇళ్ల పట్టాలను పేదలకు పంపిణీ చేయనున్న ప్రాంతాన్ని బాలినేని, కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, ఎస్పీ పరమేశ్వరరెడ్డి, సెర్ప్ సీఈఓ ఏఎండీ ఇంతియాజ్, సీఎం కార్యక్రమ కో ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ చైర్మన్ మేడపాటి షర్మిలరెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాత తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ గతంలో యరజర్ల వద్ద పట్టాల పంపిణీకి ఏర్పాట్లు చేస్తే టీడీపీ నాయకులు కోర్టుకెళ్లి అడ్డుకున్నారన్నారు. అయినా సీఎం పేదలపై అపారమైన అభిమానాన్ని చాటుకుంటూ రూ.230 కోట్లు కేటాయించి రైతుల వద్ద భూములు కొనుగోలుకు అవకాశం కల్పించారన్నారు. తొలిసారిగా ఇళ్ల పట్టాలను రిజిస్ట్రేషన్ చేసి ఇస్తున్నామని, దీని వల్ల పదేళ్ల తరువాత లబ్ధిదారులు వారి అవసరాన్ని బట్టి విక్రయించుకునే హక్కు పొందుతారన్నారు. గతంలో ఇటువంటి విధానం లేదన్నారు. పట్టా పొందిన ప్రతి ఒక్కరూ ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.1100 కోట్లు కేటాయించిందన్నారు. అందరికీ ఒకేసారి రిజిస్ట్రేషన్ చేస్తుండటంతో సర్వర్‌లో కొంత అంతరాయం ఏర్పడుతుంది తప్ప ఏ ఒక్కరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటికే 70శాతం రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. కొంతమందికి భరోసా పత్రాలు ఉన్నా రేషన్ కార్డులు లేని కారణంగా కొంత సమస్య ఉందని, వారికి రెండు మూడు రోజుల్లో రేషన్ కార్డులు మంజూరు చేయించి వారి సమస్య పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. వీటిపై తప్పుడు ప్రచారం నమ్మాల్సిన అవసరం లేదన్నారు. తొలి దఫాలో 20,840 మందికి పట్టాలను సీఎం చేతుల మీదుగా పంపిణీ ప్రక్రియ ప్రారంభిస్తామని, రెండో దశలో ఇటీవల దరఖాస్తు చేసుకున్న వారికి కూడా అందిస్తామన్నారు. పట్టాల పంపిణీ పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని, ఇందులో రాజకీయ పార్టీల ప్రమేయమేమీ లేదన్నారు. అధికారులు అన్నీ పరిశీలించిన తరువాతే లబ్ధిదారులను ఎంపిక చేశారని తెలిపారు. మొత్తం 3 నెలల్లో జరగాల్సిన ప్రక్రియను కేవలం పదిరోజుల్లోనే పూర్తి చేసిన కలెక్టర్, జాయింట్ కలెక్టర్, రెవెన్యూ, నగరపాలక సంస్థ అధికారులకు బాలినేని ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే వారి కోసం నగరంలోని ప్రతి డివిజన్ నుంచి లబ్ధిదారులు కుటుంబ సమేతంగా హాజరు కావాలని కోరారు.

అంతే కాకుండా ఒంగోలు నగర ప్రజలకు రోజు తాగునీరు పంపిణీ చేసేందుకు అవసరమైన మంచినీటి ప్రాజెక్టుకు రూ.335 కోట్లు అవసరమైతే నగరపాలక సంస్థపై ఎటువంటి భారం పడకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ మొత్తాన్ని భరిస్తున్నాయన్నారు. గతంలో టీడీపీ హయాంలో రూ.120 కోట్ల ప్రాజెక్టుకు రూ.70కోట్లు నగరపాలక సంస్థపై భారం వేశారని, కానీ ఇప్పుడు రూ.339 కోట్లను నగరపాలక సంస్థపై మాత్రం భారం లేకుండా చేసినందుకు సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ పైప్‌లైనుకు సంబంధించిన పైలాన్‌ను కూడా శుక్రవారం సీఎం ప్రారంభిస్తారని, టెండర్ వేసిన మెగా సంస్థ 6 నుంచి 7 నెలల్లోనే ఈ ప్రక్రియ మొత్తం పూర్తిచేస్తుందని ఆశిస్తున్నామన్నారు. కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ గత పదేళ్లలో ఒంగోలు నియోజకవర్గంలో 5600 మందికి మాత్రమే పట్టాలిచ్చారని, కానీ నేడు ఏకంగా 20,840 మందికి పంపిణీ చేయడం చారిత్రక ఘట్టమన్నారు. అగ్రహారం వద్ద ఒక టౌన్‌షిప్, యరజర్ల వద్ద మరో టౌన్‌షిప్ ఏర్పాటవుతాయని తెలిపారు. ఈ ప్రాంతంలో పార్కింగ్ ప్లేసులు, పార్కులు, హాస్పిటల్స్, అంగన్‌వాడీ సెంటర్లు, పాఠశాలలు, వార్డు సచివాలయాలు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, బరియల్ గ్రౌండు నిర్మిస్తామని పేర్కొన్నారు. ఎస్పీ పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ సీఎం పర్యటన భద్రతకు 1700 మందిని నియమించామన్నారు. కార్యక్రమానికి సంబంధించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని, ప్రజలు పోలీసుశాఖ ఇచ్చే సూచనలను పాటిస్తే చాలన్నారు. కార్యక్రమంలో జేసీ గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్‌మీనా తదితరులు ఉన్నారు.



నీటి పథకానికి సంబంధించిన ప్రభుత్వ జీఓను మీడియాకు చూపిస్తున్న బాలినేని

ప్రభుత్వానికి ప్రజలకు వారధులు వలంటీర్లు



మద్దిపాడులో వలంటీర్లను అభినందిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున



రామతీర్థం ప్రాజెక్టు వద్ద స్థానికులతో మాట్లాడుతున్న మంత్రి మేరుగు

- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు ఇన్‌చార్జి మేరుగు నాగార్జున

మద్దిపాడు: ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వలంటీర్లు వారధులుగా పనిచేస్తూ సంక్షేమ పథకాలను అర్హుల దరి చేరుస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి మేరుగ నాగార్జున అన్నారు. మద్దిపాడులో ఏర్పాటు చేసిన వలంటీర్లకు వందనం కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని వలంటీర్ల సేవలను కొనియాడారు. కరోనా సమయంలో వలంటీర్ల సేవలు అమోఘమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అందించడంతో వలంటీర్లు ఎంతో నిబద్ధతతో పని చేస్తున్నారని కితాబిచ్చారు. వలంటీర్ల సేవలకు గుర్తింపుగా ఏటా ప్రోత్సాహక నగదు ఇస్తున్నారని, ఈ ఏడాది అదనంగా 50 శాతం నగదు ప్రోత్సాహకాలు ఇస్తున్నట్లు తెలిపారు. వలంటీర్ల వ్యవస్థపై తప్పుడు అభియోగాలు మోపిన ప్రతిపక్ష నాయకులకు బుద్ధి చెప్పే సమయం వస్తుందన్నారు. వలంటీర్లు నిశితంగా గమనించి ఈ వ్యవస్థను అభాసుపాలు చేయడానికి ప్రయత్నించే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సమర్థవంతంగా పనిచేస్తున్న వలంటీర్ వ్యవస్థ ప్రభుత్వంలో ఎంతో కీలకంగా మారిందన్నారు. అనంతరం వలంటీర్లను సన్మానించి నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, పార్టీ ప్రధాన కార్యదర్శి వాకా కోటిరెడ్డి, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు సీనియర్ నాయకులు మోరబోయిన సంజీవరావు, తేళ్ల పుల్లారావు, పోతినేని శ్రీనివాసరావు, మండవ బాల చంద్రమౌళి, నందిపాడు సొసైటీ అధ్యక్షుడు పూనాటి చిన్న అప్పారావు, లక్ష్మీనారాయణ, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బెజవాడ రాము, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నారా సుబ్బారెడ్డి, అన్వేష్, శ్రీకాంత్, ఎంపీటీసీ రాయపాటి వెంకట సుజాత తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి: వలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులు వంటి వారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. చీమకుర్తి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వలంటీర్ల సేవలకు గుర్తింపుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సేవా పురస్కారాలతో అభినందిస్తున్నారన్నారు. అనంతరం వలంటీర్లకు సేవా పురస్కారాలు అందించారు. తొలుత రామతీర్థం రిజర్వాయర్‌ను సందర్శించారు. స్థానిక పరిసరాలలోని ప్రజల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, కౌన్సిలర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు పరిశీలకునిగా దేవినేని మల్లికార్జునరావు

ఒంగోలు: సంతనూతలపాడు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకునిగా మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జునరావును నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఒక ప్రకటన విడుదల చేసింది. ఆయన నియోజకవర్గ పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తారని పేర్కొంది.

క్లుప్తంగా

అనుమానాస్పద స్థితిలో కార్మికుడు మృతి

మద్దిపాడు: మండలంలోని గుండ్లాపల్లి గ్రోత్ సెంటర్‌లో ఓ కార్మికుడు అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన గురువారం ఉదయం వెలుగుచూసింది. పోలీసుల కథనం మేరకు.. గ్రోత్ సెంటర్‌లోని మందాకిని ఇండ్రస్టీస్‌లో దిలీప్ కుమార్ అనే వ్యక్తి రెండున్నరేళ్లుగా పని చేస్తున్నాడు. ఫ్యాక్టరీలో పని చేయడానికి కార్మికులు కావాలని యజమాని కోరడంతో దిలీప్ కుమార్ తనకు తెలిసిన రాజేష్ అనే వ్యక్తికి విషయం చెప్పాడు. బుధవారం సాయంత్రం ముఖేష్(35) అనే వ్యక్తిని రాజేష్ ఫ్యాక్టరీకి తీసుకువచ్చాడు. కొంత సమయం తర్వాత రాజేష్, ముఖేష్ ఇద్దరూ మద్యం తాగి, చేపలు తిని ఫ్యాక్టరీలోని ఓ గదిలో నిద్రించారు. గురువారం ఉదయం వారి పక్క గదిలో ఉన్న దిలీప్ కుమార్ నిద్ర లేపడానికి ప్రయత్నించాడు. రాజేష్ మెల్లగా నిద్ర లేచి, పక్కనే నిద్రిస్తున్న ముఖేష్‌ను కదిపాడు. ఎంత ప్రయత్నించగా ముఖేష్ నిద్ర లేవకపోవడంతో పక్కకు పొర్లించగా నోటి వెంట నురగ వచ్చింది. పరిస్థితిని ఫ్యాక్టరీకి యజమానికి తెలియడంతో ఆయన మద్దిపాడు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలాన్ని ఏఎస్సై రమేష్ కృష్ణ పరిశీలించారు. రాజేష్ పరారుకావడంతో ముఖేష్‌కు సంబంధించి ఎటువంటి సమాచారం లభించలేదని ఏఎస్సై తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

బ్యాంక్ అవకతవకల్లో మెప్మాకు సంబంధం లేదు

మార్కాపురం టౌన్: మార్కాపురం ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయంలో మహిళల పేరుతో రుణాల మంజూరులో జరిగిన అవకతవకల్లో మెప్మాకు ఎటువంటి సంబంధం లేదని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ అధ్యక్షురాలు, వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ దొడ్డా భాగ్యలక్ష్మి స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. బ్యాంక్ నిధుల గోల్‌మాల్‌లో మెప్మా సిబ్బంది పాత్ర ఉన్నట్లు ఎల్లో మీడియా చేస్తున్న ప్రచారాన్ని కొట్టిపడేశారు. రెండు రోజుల క్రితం బ్యాంక్ ఉన్నతాధికారులు చేపట్టిన ఆడిట్‌లోనూ మెప్మా పాత్ర లేదని నిర్ధారించిన విషయాన్ని గుర్తు చేశారు. పథకాల అమలులో అవకతవకలకు చోటు లేదని, అర్హులకు న్యాయం జరుగుతుందన్నారు.

పేదరిక నిర్మూలనే సీఎం జగన్ లక్ష్యం

- నవరత్నాలు పథకాలతో మారిన పేద ప్రజల జీవన స్థితిగతులు
- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్
- ఆశీర్వదించండి ప్రణాళికతో కొండపిని అభివృద్ధి చేస్తానని హామీ
- పొన్నలూరు మండలంలో 'పల్లెపల్లెకు సురేష్ అన్న సిద్ధం' కార్యక్రమం



పెదవెంకన్నపాలెంలో మాట్లాడుతున్న మంత్రి సురేష్

పొన్నలూరు: రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలతోపాటు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి సంక్షేమ పథకాలు అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదరికం లేని గ్రామాలను సృష్టిస్తున్నారని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. మండలంలోని పెదవెంకన్నపాలెం, విప్పగుంట, చౌటపాలెం గ్రామాల్లో గురువారం 'పల్లెపల్లెకు సురేష్ అన్న సిద్ధం' కార్యక్రమం నిర్వహించి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మంత్రి సురేష్ మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా ప్రభుత్వ భవనాలను క్షేత్ర స్థాయిలో నిర్మించి సచివాలయ వ్యవస్థ ద్వారా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన సాగిస్తున్నారన్నారు. వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ పింఛన్ కానుక, అమ్మఒడి, విద్యా కానుక, విద్యాదీవెన, విదేశీ విద్య, ఇంగ్లిష్ మీడియం, నాడు–నేడు, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలకు రూప కల్పన చేసి పేద కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన కల్పించారన్నారు. జవాబుదారీ పాలనతో ఏదో ఒక పథకం రూపేనా ప్రభుత్వ ఫలాలు అందజేస్తూ పేదరిక నిర్మూలనకు సీఎం వైఎస్ జగన్ కృషి చేస్తున్నారన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారి కోసం ఆరోగ్యశ్రీలో అనేక మార్పులు చేసి వైద్య ఖర్చుల పరిమితిని రూ.25 లక్షలకు పెంచి ఆదుకున్నారన్నారు.

రెండు నెలల్లోనే అభివృద్ధి పనులు

కొండపి నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితులైన రెండు నెలల్లోనే నియోజకవర్గ అభివృద్ధికి వివిధ పనులు చేపట్టామని మంత్రి సురేష్ పేర్కొన్నారు. కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్న ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తులను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన పెద్ద మనసుతో 50 మందికి సుమారుగా రూ.60 లక్షలు మంజూరు చేశారన్నారు. అలాగే సీసీ రోడ్ల నిర్మాణానికి, తారు రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేయించామన్నారు. సంగమేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వాగ్దానం చేశారు.

ఆశీర్వదించండి.. అండగా ఉంటా

జగనన్న ఆశీస్సులతో మీలో ఒకడిగా కొండపి నియోజకవర్గానికి వచ్చా, ప్రజలు ఆశీర్వదించి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలిపిస్తే కొండపి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మంత్రి సురేష్ పేర్కొన్నారు. గత పాలకుల తీరుతో కొండపి అభివృద్ధిలో వెనుకబడిందని విమర్శించారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన స్వామి ఈ ప్రాంత అభివృద్ధికి ఒక్క పని కూడా చేయలేదన్నారు. కొండపి నియోజకవర్గంలో 15 వేల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మంజూరైన మరుగుదొడ్లు నిర్మించకుండానే బిల్లులు చేసుకుని మింగేశారని దుయ్యబట్టారు. నీరు–చెట్టు పనుల్లో లక్షల రూపాయల నిధులు కమీషన్ల పద్ధతిలో నొక్కేశారన్నారు. చౌటపాలెం గ్రామంలో పంది వాగుపై వంతెన నిర్మాణానికి రూ.60 లక్షలతో ప్రతిపాదనలు పంపించామన్నారు. విప్పగుంట, పోలినేనిపాలెం రహదారికి కూడా ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

వైఎస్సార్ సీపీలో ఎలాంటి గ్రూపులు లేవని, ఉన్నది జగనన్న గ్రూపు మాత్రమేనని ప్రజల ఆశీస్సులతో రానున్న ఎన్నికల్లో ఖచ్చితంగా కొండపిలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తామన్నారు. మళ్లీ వచ్చేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనన్నారు. ప్రత్యేక మేనిఫెస్టో రూపొందించి కొండపి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.



చౌటపాలెంలో పొగాకును పరిశీలిస్తున్న మంత్రి సురేష్

అనంతరం పొగాకు పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ నవులూరి నరసింగరావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నవులూరి మధు, దివి శ్రీనివాసులు, నవులూరి వెంకటేశ్వర్లు, ప్రసాద్, చల్లా హరిబాబు, సర్పంచ్ చొప్పర జ్యోతి, ముప్పా సుబ్బారావు, కోటేశ్వరరావు, నరసింగరావు, గుర్రం ఆదెయ్య, కొరకూటి కొండలరావు, చుంచు వెంగళరావు, బండారు మాధవ, సర్పంచ్ అనుమోలు ప్రసాద్, ఎంపీటీసీ కాట్రగడ్డ నరసింగరావు, చెన్నారెడ్డి సీతయ్య, దారా మాధవరావు, నవులూరి చెన్నయ్య, దొన్నెముద్దల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సైన్యమే జనానికి రక్ష



వలంటీర్లను సత్కరిస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మ

- వైఎస్సార్ సీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి
- అన్ని సమయాల్లో ఆప్తులు వలంటీర్లేనన్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

కురిచేడు: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు చేరవేయడంలో వలంటీర్లది కీలక పాత్ర అని ఆ పార్టీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. స్థానిక వాణీ కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో బూచేపల్లి శివప్రసాదరెడ్డితో పాటు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయలేని పనిని వినూత్నంగా ఆలోచించి గ్రామ సచివాలయ వ్యవస్థ, వలంటరీ వ్యవస్థల ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి చేసి చూపించారన్నారు. వలంటీర్లందరూ చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి మంచి పేరు తెచ్చిపెట్టారన్నారు. కరోనా కష్టకాలంలో కన్న బిడ్డలు సైతం దూరం పెట్టారని, కానీ, వలంటీర్లు ప్రతి ఒక్కరికీ బాధ్యతగా సేవలందించి ప్రాణాలు కాపాడారని గుర్తుచేశారు. గత ప్రభుత్వం జన్మభూమి కమిటీల పేరుతో పథకాల ద్వారా జేబులు నింపుకుందని విమర్శించారు. అప్పట్లో ఏ ప్రభుత్వ పథకం కావాలన్నా కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేదన్నారు. కొందరికి చలానా ముట్టజెబితేనే పథకాలు అందేవన్నారు. నేడు ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి వారికి అర్హత ఉన్న పథకాలతో పాటు అవసరమైన సర్టిఫికెట్లను వలంటీర్లే తీసుకెళ్లి ఇస్తున్నారన్నారు. గ్రామంలో లేని వారికి సుదూర ప్రాంతాలకు వలంటీర్లే సొంత ఖర్చులతో వెళ్లి మరీ పింఛన్లు పంపిణీ చేస్తున్న సంఘటనలు చూస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రజల కష్టాలను అర్థం చేసుకుని వారి అవసరాలు తీర్చేవిధంగా ముందు చూపుతో పనిచేస్తోందన్నారు. అలాగే వలంటీర్ల సేవలను గుర్తించి వారికి సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర బిరుదులతో సత్కరిస్తోందన్నారు. రాబోయే రోజుల్లో వలంటీర్లు మరింత గుర్తింపు తెచ్చుకుని సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత వలంటీర్లపై ఉందన్నారు. కష్టకాలంలో పేదలు మూడుపూటలా తిండి తింటున్నారంటే.. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు వలంటీర్ల ద్వారా నేరుగా లబ్ధిదారులకు చేరడమే కారణమన్నారు. గత టీడీపీ ప్రభుత్వం 2014 ఎన్నికల సమయంలో 900 హామీలిచ్చిందని, ఎన్నికల అనంతరం మర్చిపోయిందని గుర్తుచేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం 2019 ఎన్నికల్లో హామీ ఇచ్చిన నవరత్నాలతో పాటు హామీ ఇవ్వని వాటిని సైతం విజయవంతంగా అమలుచేసిందని శివప్రసాద్‌రెడ్డి వివరించారు. నియోజకవర్గంలోని ప్రతి వలంటీర్‌కు రూ.5 లక్షల ప్రమాద బీమాను బూచేపల్లి వెంకాయమ్మసుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా చేయిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని, దర్శి నియోజకవర్గంలో బూచేపల్లి శివప్రసాదరెడ్డిని ఎమ్మెల్యేని చేసుకునేందుకు ప్రతిఒక్కరూ కలిసికట్టుగా సైనికుల్లా పనిచేయాలని కోరారు. స్థానిక పెద్ద చెరువును తాగునీటి చెరువుగా మార్చేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ వలంటీర్లంతా జగన్ సైనికులని అన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం కల్పించారన్నారు. అనంతరం ఐదుగురు వలంటీర్లకు సేవారత్న అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో డీఎల్‌డీఓ సాయికుమార్, జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, రాష్ట్ర షేక్ కార్పొరేషన్ డైరెక్టర్, వైద్య విభాగం కన్వీనర్ డాక్టర్ ఎస్ఎం బాషా, జేసీఎస్ కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కేవీ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ కండె గంగయ్య, జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ షేక్ సైదా, మాజీ వైస్ చైర్మన్ కే నాగేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ వైవీ సుబ్బయ్య, సర్పంచ్‌లు కేసనపల్లి కృష్ణయ్య, కాసు భాస్కరరెడ్డి, నక్కా రామకృష్ణ, సాదం రాజేశ్వరి, వైస్ ఎంపీపీ అన్నెం అరుణ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నిమ్మకాయల రాజయ్య, సొసైటీ ప్రెసిడెంట్ పోతిరెడ్డి నాగిరెడ్డి, ఎంపీటీసీలు బుల్లం వెంకట నర్సయ్య, కానాల శివారెడ్డి, ఆవుల లక్ష్మీవెంకటరెడ్డి, నాయకులు తెల్లమేకల వెంకటేశ్వర్లు, నారు శ్రీనివాసరెడ్డి, నుసుం ప్రతాపరెడ్డి, గొట్టిపాటి బాలకోటయ్య, మాదిరెడ్డి రామకృష్ణారెడ్డి, అన్నెం అమర్‌నాథ్‌రెడ్డి, గుంటక నాసరరెడ్డి, ఇందూరి వెంకటనర్సిరెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కృష్ణ, నరసింహ, రమణారెడ్డి, మౌలాలి, రమేష్, జక్రయ్య, నాయకులు,కార్యకర్తలు,అభిమానులుపాల్గొన్నారు.

పశ్చిమ ప్రకాశానికి అండ.. వెలిగొండ

- వైఎస్సార్ సీపీ హయాంలోనే వేగంగా అభివృద్ధి పనులు
- సంక్షేమం కొనసాగించేందుకు మరోమారు దీవించండి
- పార్టీ శ్రేణులు కలిసికట్టుగా ఉండి పచ్చ నేతల కుయుక్తులను తిప్పికొట్టాలి
- గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే అవకాశం రావడం నా అదృష్టం
- కంభంలో వైఎస్సార్ సీపీ శ్రేణులతో ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



మాట్లాడుతున్న కేపీ నాగార్జునరెడ్డి

కంభం: పశ్చిమ ప్రకాశం వాసులకు వెలిగొండ ప్రాజెక్టు కొండంత అండగా ఉండబోతోందని వైఎస్సార్ సీపీ గిద్దలూరు ఇన్‌చార్జి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. మహానేత వైఎస్సార్ ప్రారంభించిన వెలిగొండ ప్రాజెక్టును ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పూర్తి చేసి జాతికి అంకితం చేయడం వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యులకు గర్వకారణమన్నారు. గురువారం కంభంలోని యూటీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మండల వైఎస్సార్ సీపీ శ్రేణుల ఆత్మీయ సమ్మేళనంలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డితో కలిసి ఎమ్మెల్యే కేపీ పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ.. గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు త్వరలోనే వెలిగొండ ప్రాజెక్టు ద్వారా సాగునీరు, తాగునీరు అందనున్నాయన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు. డివిజన్ కేంద్రమైన మార్కాపురంలో వైద్య కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా పశ్చిమ ప్రకాశం అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని సీఎం వైఎస్ జగన్ చాటిచెప్పారన్నారు. తమ కుటుంబం గడిచిన 50 ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతోందని, ఈ దఫా గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటానని, ఏ అవసరం ఉన్నా నేరుగా సంప్రదించాలని పార్టీ శ్రేణులకు భరోసా ఇచ్చారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, అందుకే సీఎం జగనన్న 'మీ కుటుంబానికి మంచి జరిగితేనే ఓటు వేయండి' అని ధైర్యంగా ప్రకటించారన్నారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా ఎంతో మంది ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సాధించారన్నారు. మైనారిటీల గుండెల్లో దివంగత నేత వైఎస్సార్ చిరస్థాయిలో నిలిచారన్నారు. గత నాలుగున్నరేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన మంచిని క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాలని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. టీడీపీ నేతల కుయుక్తులను తిప్పికొట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల మాట్లాడుతూ.. టీడీపీ హయాంలో దోచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కంభంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయించుకున్నట్లు తెలిపారు. గత పాలకుల హయాంలో ఊరికి 10 లోపే ఉన్న పింఛన్లు వైఎస్ జగన్ పాలనలో వందల సంఖ్యకు చేరుకున్నాయన్నారు. ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్లు ఏలం వెంకటేశ్వర్లు, నెమలిదిన్నె చెన్నారెడ్డి, సర్పంచులు పల్నాటి బోడయ్య, బత్తుల తిరుపాలమ్మ(రజని), మహబూబ్‌పీరా, రసూల్, సుజాత, సుభద్ర, నర్రా నాగార్జునరెడ్డి, మద్దు శ్రీనివాస్‌యాదవ్, ఎంపీటీసీలు ఆనంద్, రఫీ, నాగరాజు, రామ్మూర్తి, హసీనా, ఖాసింబి, సుబ్బులు, కోఆప్షన్ సయ్యద్ సలీం, ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం, నాయకులు సబ్బసాని సాంబశివారెడ్డి, నరాళశ్వరరెడ్డి, లాయర్ శ్రీనివాసులరెడ్డి, పెద్ద కోటేశ్వరరావు, సుబ్బయ్య, కృష్ణ, గ్రామ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహనీయుడు 'ఉయ్యాలవాడ'

- విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఏపీఐఐసీ చైర్మన్ జంకె



విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జంకె

మార్కాపురం టౌన్: స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలకు తెగించి బ్రిటిష్ పాలకులపై పోరాడిన మహనీయుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి పేర్కొన్నారు. గురువారం మార్కాపురంలోని మార్కెట్ యార్డు వద్ద ఏర్పాటు చేసిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జంకె మాట్లాడుతూ.. బ్రిటిషర్లపై దండయాత్ర చేసి వీరమరణం పొందిన ప్రథమ భారత స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. రెడ్డి సంక్షేమ సంఘం ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీ పొల్యూషన్ బోర్డు సభ్యులు వెన్న హనుమారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు డీవీ కృష్ణారెడ్డి, గుంటక సుబ్బారెడ్డి, శ్రీశైలం ట్రస్టుబోర్డు సభ్యురాలు డాక్టర్ కనకదుర్గ, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు కంది ప్రమీలారెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు టి.వెంకటరామిరెడ్డి, కె.రమణారెడ్డి, వి.వెంకటరెడ్డి, బి.శివారెడ్డి, జి.భాస్కర్‌రెడ్డి, కె.లక్ష్మీరెడ్డి, ఆర్.చెంచిరెడ్డి, సీహెచ్ నరసింహారెడ్డి, రామిరెడ్డి, జి కాశీరెడ్డి, కె.మల్లారెడ్డి ఆర్‌వీ సుబ్బారెడ్డి, కోఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, ప్రముఖ వైద్యులు డీవీ కృష్ణారెడ్డి, టైలర్ల సంఘ జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి, నెహ్రూ యువ కేంద్రం మాజీ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, డీవీఆర్, గాయం శ్రీనివాసరెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంబ్రాయిడరీ యూనిట్‌ను పరిశీలించిన సెర్ప్ సీఈఓ



ఎంబ్రాయిడరీ యూనిట్‌ను పరిశీలిస్తున్న సెర్ప్ సీఈఓ ఇంతియాజ్, డీఆర్‌డీఏ పీడీ వసుంధర

మద్దిపాడు: రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో కంప్యూటర్ ఎంబ్రాయిడరీ మిషన్ కొనుగోలు చేసి సక్సెస్‌ఫుల్‌గా నడుపుతున్న కవితకు చెందిన యూనిట్‌ను గురువారం మధ్యాహ్నం సెర్ప్ సీఈఓ ఏఎండీ ఇంతియాజ్ పరిశీలించారు. యూనిట్ ఖరీదు, ప్రభుత్వం నుంచి ఏ విధంగా సాయం అందుకున్నారు, యూనిట్ తీసుకున్న తర్వాత వారి జీవన ప్రమాణాల పరిస్థితి గురించి కవిత, ఆమె భర్త రాజేష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ పలువురు మహిళలు డ్వాక్రా రుణాలు తీసుకుని స్వయం ఉపాధి పొందుతున్నారన్నారు. దానికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను కూడా వినియోగించుకునేందుకు డాక్టర్ వైఎస్సార్ క్రాంతి పథంలో కూడా పలు స్కీములు ఉన్నాయని వివరించారు. వాటిని వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ టి.వసుంధర, లైవ్లీహుడ్ డీపీఎం పి.డేవిడ్, బ్యాంక్ లింకేజీ డీపీఎం బీ సుబ్బారావు, ఫైనాన్స్ డీపీఎం సీహెచ్ నరసింహారావు, ఏపీఎం నరేంద్రకుమార్, సీసీలు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు మత్స్యకారుడు మృతి



వెంకటేశ్వర్లు మృతదేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి సురేష్



మృతుడి భార్య రమణమ్మకు ఆర్థికసాయం అందజేస్తున్న మంత్రి సురేష్

- మృతదేహానికి నివాళులర్పించిన మంత్రి సురేష్
- కుటుంబ సభ్యులకు రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేత
- ప్రభుత్వ సాయం వేగంగా అందించాలని అధికారులకు మంత్రి ఆదేశం

సింగరాయకొండ(మర్రిపూడి): తోటి మత్స్యకారులతో కలిసి వేటకు వెళ్లిన వ్యక్తి కొంత సేపటికే ప్రమాదవశాత్తు సముద్రంలో పడి మరణించాడు. ఈ సంఘటన గురువారం వేకువజామున సింగరాయకొండ మండలం ఊళ్లపాలెం తీరంలో చోటుచేసుకుంది. ఊళ్లపాలెం పంచాయతీ దేవలం పల్లెపాలేనికి చెందిన మత్స్యకారుడు కన్నా వెంకటేశ్వర్లు విగతజీవిగా ఒడ్డుకు చేరాడన్న వార్త తెలియడంతో పల్లెపాలెం మొత్తం తీరానికి చేరుకుంది. ఆయన మృతదేహాన్ని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మృతుడి భార్య రమణమ్మకు రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, ఆ శాఖ కమిషనర్‌కు పరిస్థితిని వివరించారు. ప్రభుత్వం తరఫున రావాల్సిన ఆర్థిక సాయాన్ని త్వరగా అందించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. మంత్రి వెంట వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి, పాకనాటి సుబ్బారెడ్డి, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి శీలం రాము, వీఆర్ఓ విజయమోహన్‌రావు, కొక్కిలిగడ్డ వెంకటేశ్వర్లు, గొల్లపోతు రమణయ్య, సింగోతు గోవిందు, అవనిగడ్డ పున్నయ్య, అప్పాడి విజయకుమార్, కుర్రు నరసింహారావు, కారాని నాగేశ్వరరావు, గొల్లపోతు గోవర్ధన్, పుట్టా శ్రీనివాసులరెడ్డి తదితరులు ఉన్నారు.

వడగాడ్పులపై వైద్య శాఖ అప్రమత్తం

- జాగ్రత్తగా ఉండాలని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, జాతీయ వ్యాధి నియంత్రణ సంస్థ సూచన
- మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, నోడల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బందికి శిక్షణ



శిక్షణలో పాల్గొన్న మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, నోడల్ ఆఫీసర్లు

ఒంగోలు టౌన్: వేసవి ప్రారంభానికి ముందే ఎండలు మండిపోతుండడంతో వైద్యారోగ్య శాఖ అప్రమత్తమైంది. ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, జాతీయ వ్యాధి నియంత్రణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం జూమ్ కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, హాస్పిటల్ నోడల్ ఆఫీసర్లు, జిల్లా స్థాయి నోడల్ ఆఫీసర్లకు శిక్షణ ఇచ్చారు. ఎండ అధికంగా ఉన్న సమయంలో బయట తిరగకుండా ఇంట్లో విశ్రాంతి తీసుకోవాలని, ద్రవ పదార్థాలు ఎక్కువగా సేవించాలని, పొలాల్లో పనిచేసే కూలీలు, ఇతర కార్మికులు తప్పనిసరిగా తమ వెంట మంచినీరు తీసుకెళ్లేలా అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా స్థాయి ఆస్పత్రులు, మెడికల్ కాలేజీల్లో పనిచేసే వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వడదెబ్బకు గురైన వారికి వెంటనే చికిత్స అందించాలన్నారు. వడదెబ్బ బాధితులు, మృతుల వివరాలు ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. శిక్షణా కార్యక్రమంలో మెడికల్ కళాశాల పిన్సిపాల్ డాక్టర్ ఎ.ఏడుకొండలరావు, నోడల్ ఆఫీసర్ డాక్టర్ బి.తిరుమలరావు, ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ భగీరథి, డాక్టర్ రాహుల్, డాక్టర్ రవిశంకర్, వెంకటేశ్వర్లు, డాక్టర్ మోక్షానందం పాల్గొన్నారు.